
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 25 అక్టోబర్ 2024



# నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రా య సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబా టుతనం స్వభావం ప్రభావాన్ని, సమకాలిన, క్షున్నమైన, అనుభవ పూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 5న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రా య సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, కుల సంఘాలు ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను, అభ్యర్థనలను వ్రాతపూర్వకంగా వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ కి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మానవతా దృక్పథంతో పదివేల రూపాయల చెక్కును

# అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మానవతా దృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా,



# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి









జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి

పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి

ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్

# నగరపాలక సంస్థ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి.



## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### శాస్త్రీయ విధానం ప్రకారం డివిజన్లకు పారిశుధ్య సిబ్బంది కేటాయింపు

### కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి

### కార్పోరేషన్ లో కొత్తగా ఒక అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు

### పన్ను వసూళ్ల అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలి

### మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ లో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రైయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ నగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్దతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని, పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని, పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు, హెూటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాలని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవు తుందని అన్నారు.టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని, ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హెూర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని, ఎక్కడ నోటీసులు ఇవ్వకుండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. రెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూ అక్రమ హెూర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో వసూళ్లు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో పదివేల రూపాయల చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మానవతా దృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా, గత రెండున్నర సంవత్సరాలుగా బాగోగులు చూస్తూ చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం కోలుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా, కుటుంబ సభ్యులను సంప్రదించి ఇప్పుడు సొంత ఇంటికి తీసుకు వెళుతున్నారని అన్నం ఫౌండేషన్ స్థాపకులు అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు.దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారితో మాట్లాడి కుటుంబం నేపథ్యం వివరాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల చెక్కును అందజేశారు. మతి స్థిమితం కోల్పోయిన సమయంలో చికిత్స అందించి, మా కుటుంబ సభ్యులతో నన్ను చేర్చిన అన్నం ఫౌండేషన్ కు, మానవతా దృక్పథంతో సహకారం అందించిన జిల్లా కలెక్టర్ కు దాసరి రమాదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నం శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "చిన్నారులతో ముచ్చట్లు"



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 24: (ప్రజా జ్యోతి) అదనపు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళ శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ సోనీ ప్రేమ లీన ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నారాయణ టెక్నో పాఠశాలలో "చిన్నారులతో ముచ్చట్లు" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పిస్తూ ప్రముఖంగా ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శ-చెడు స్పర్శ అంశంపై తాము ఎలా వ్యవహరించాలి ఎదుటివారి దుర్బుద్ధిని గ్రహించే విషయంపై తర్ఫీదు ఇచ్చారు. మారకద్రవ్యాల వాడకం, ఇంటర్నెట్లో అశ్లీల దృశ్యాలపై పిల్లలు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవి (ఎడ్యుకేషన్ విభాగం), అనిత(హెల్త్ విభాగం), స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి... కమాండెంట్ చటర్జీ.



సత్తుపల్లి అక్టోబర్24 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల నాడు 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ సిబ్బంది,మరియు స్టానిక సత్తుపల్లి పట్టణ పోలీసు వారి అధ్వర్యంలో పోలీసు ఫ్లాగ్ డే దినోత్సవాలలో భాగంగా,గంగారం గ్రామం నుండి సత్తుపల్లి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది, మరియు అధికారులు ఈ బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. చటర్జీ మాట్లాడుతూపోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని, వారి ఆత్మకు శాంతి కలగలనే కాంక్షతో, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు,పోలీసు అమరవీరుల దినోస్తవము సంధర్భముగా సిబ్బంది, మరియు అధికారులు బైక్ ర్యాలీని నిర్వహించినామని తెలిపారు.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ బెటాలియన్ కమాండెట్ యస్.డి.రంగారెడ్డి , మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్ లు,ఆఫీసర్స్ మరియు స్టానిక సత్తుపల్లి పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి







### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి

### పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి

### ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి..

## ఎమ్మార్పీఎస్ నాయకులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు..

తల్లాడ, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా ఈనెల 25వ తేదీన ఖమ్మంలో టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగల యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయాలని తల్లాడ మండలం పినపాక గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు దంతనపల్లి కృష్ణార్జున్ రావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ శాసనసభ సమావేశాల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపాలని కోరారు. అట్టడుగు వర్గాలకు మేలు జరగాలనే ఉద్దేశంతో



ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు మాదిగల స్థితిగతులు తెలుసుకొని వర్గీకరణ చేయాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పును దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు శాసనసభలో ఆమోదించాలని కోరారు. ఖమ్మం జిల్లా నుండి మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కృష్ణార్జున్ రావు కోరారు.

# సేవాలాల్ మేరమ్మ మందిర స్థలానికి ఆర్థిక సాయం చేసిన అయ్యప్ప కుమారులు



కల్లూరు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సేవాలాల్ మేరమ్మ తల్లి మందిరం నిర్మించడానికి పెద్దలు పసుమర్తి చంద్రరావు స్వగృహంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మేరమ్మ తల్లి మందిరం నిర్మించడానికి సిహెచ్.అయ్యప్ప కుమారులు స్థలానికి రెండు లక్షల పదిహేను వేల 116 రూపాయలు తమ వంతు ఆర్థిక సహాయం చేయటానికి ముందుకు వచ్చినందుకు గ్రామం తరపున పసుమర్తి చంద్రరావుకి,ఆర్థిక సాయం అందించిన సిహెచ్ రమేష్,సిహెచ్ వెంకటరమణ లకి,లక్ష్మీపురం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుగులోతు కృష్ణ,గూగులోతు ప్రసాద్,బానోత్ ధర్మ,బానోత్ రాంప్రసాద్,ఇస్లావత్ దీప్లా,భూక్యా వీర ప్రసాద్,భూక్య కృష్ణ,గాలం వెంకటేశ్వరరావు,భూక్యా రవీంద్ర, బానోత్ నవీన్, సునావత్ భద్ర, మాలోత్ హనుమంతు,మందపాటి మాధవరెడ్డి అంజి తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం మహాసభను జయప్రదం చేయండి..

## సీపీఎం నాయకులు మాచర్ల భారతి..



తల్లాడ, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): సిపిఎం తల్లాడ మండల కమిటీ సమావేశం స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాచర్ల భారతి, మాదినేని రమేష్ మాట్లాడుతూ తల్లాడ మండలం లో అన్నారుగూడెం గ్రామంలో జరుగు సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తానన్న ఆరు పథకాలను వెంటనే అమలు చేయాలని, రైతులకు నిరుద్యోగులకు అమలు చేస్తానన్న పథకాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల పక్షాన ప్రజలతో మమేకమై సిపిఎం పార్టీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాత భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్య నారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ ఎస్కే మస్తాన్ చల్లా నాగేశ్వరరావు ముచ్చింతల చెన్నయ్య పాల్గొన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

## 172 సీట్లకు గాను గురువారం నాటికి 53 సీట్లు ఖాళీ.. అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telan gana.go v.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయం లో అన్న ప్రసాద వితరణ.



సత్తుపల్లి అక్టోబర్24 ప్రజా జ్యోతి.: పట్టణ శివారులో గల శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు ఉచిత అన్న ప్రసాద (భిక్ష) వితరణను పట్టణ సిఐ దంపతులు కిరణ్,గీత లు గురువారం ప్రారంభించినారు. సుమారు 450 మంది స్వాములకు మరిడి చంద్రమోహన్,రజిని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని విశేష,పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇంతమంది స్వాములకు ఉచిత అన్న ప్రసాదము ఏర్పాటు చేయడం అభినందనీయమని, వారిని అభినందించారు. అంతేకాకుండా సిఐ దంపతులు స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం ను స్వయంగా వడ్డించారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు , ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, వందనపు సత్యనారాయణ, రావి నాగేశ్వరరావు, భీమిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వర రావు, పోలిశెట్టి శివకుమార్, దురిశేటి శ్రీనివాసరావు, నాగుబండి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు మాలాధారులకు వడ్డన సేవలందించారు.

# 1984 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆత్మీయ కలయిక



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎంపికైన1984 బ్యాచ్ కానిస్టేబుళ్లు నగరంలోని ప్రవేటు హోటల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్స్‌గా ఉద్యోగం ప్రారంభించి హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ హోదాల్లో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్న వీరందరనీ తోటి సహచరుల ప్రోద్బలంతో నాలుగు దశాబ్దాల తర్వాత ఆత్మీయ కలయిక ద్వారా కలుసుకుని ఆనందంగా గడిపారు. 105 మంది సివిల్ కానిస్టేబుల్స్ బ్యాచ్ లో ప్రస్తుతం 41 మంది సర్వీసులో ఉండగా, 39 మంది ఉద్యోగ విరమణ పొందగా 25 మంది చనిపోయారు. ఆత్మీయులంతా చాలా కాలం తరువాత కుటుంబాలతో కలసి సేద తీరారు. ఈ కార్యక్రమానికి చనిపోయిన వారి కుటుంబాలను సైతం ఆహ్వానించి వారిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. గత స్మృతులు నెమరువేసుకొని ఆహ్లాదకరంగా గాడిపారు. పోలీస్ సర్వీస్ చేసుకున్న తీపి గుర్తుగా మేమంటోలు తయారు చేసుకొని ఒకరినొకరు బహూకరించుకున్నారు. మోహన్ రావు, రామచంద్రరావు, రాయప్ప, శ్రీశైలం, రహీమ్, శ్రీనివాసులు, మాదల శ్రీనివాసరావు, పూనాటి సత్యనారాయణ, ప్రత్యేక చొరవ తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సమారాధన.





## సమారాధనను అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.

## మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష శ్రీ.

తిరుమలాయపాలెం, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి : సకల ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి వి వి పి హాస్పిటల్ మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. తిరుమలాయపాలెం టి జి వి వి పి హాస్పిటల్ లో గురువారం నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా జరప తలపెట్టిన వనసమారాధన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక, కరపత్రాన్ని మెడికల్ సూపరిటెండెంట్ కృపాఉష శ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమం లో ప్రతీ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, టి ఎన్ జి ఓ ఎస్ నాయకులు జడ్ ఎస్ జయపాల్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, హెడ్ నర్స్ దయమణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య, రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్, కొప్పుల దిలీప్, డూప్పింగ్, స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత, ఝాన్సీ, ఫార్మాసిస్ట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఎం పి డి ఓ, తహసీల్దార్, కార్యాలయాలలో, పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరణలు. సకల ఉద్యోగుల సమారాధన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను ఎం పి డి ఓ కార్యాలయ సువరింటెండెంట్ శారదదేవి, ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సహాయకులు శ్రీనివాస్, ఎపిఎం అలివేలు మంగ, మండల వ్యవసాయధికారి సీతారామిరెడ్డి, పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఏ లక్ష్మణ్, వీరయ్య, సహాయకురాలు లాహిరి, ఆవిష్కరించారు.

పోలీస్ స్టేషన్ లో.... ఎస్ ఐ కూచిపూడి జగదీశ్ పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మారథాన్ రన్ లో పతకం సాధించిన కానిస్టేబుల్ ను అభినందించిన పోలీస్ కమిషనర్



అక్టోబర్ 20 న ఢిల్లీ లో జరిగిన వేదాంత హాఫ్ మారథాన్ రన్ లో పతకం సాధించిన కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.మొత్తం 36000 మంది పాల్గొన్న హాఫ్ మారథాన్ రన్ లో కానిస్టేబుల్ పిల్లి రాజు 01:53 నిముషాలలో పూర్తి చేసి మెడల్ సాధించారు. అంతేకాకుండా ఆగష్టు 28న ఎన్ఎండిసి మారాథోన్ హైదరాబాద్ రన్ 42 కిలోమీటర్ల పరుగులో కూడా 04:42 నిముషాలు పూర్తి చేసి మెడల్ సాధించారు. క్రీడల పట్ల వున్న మక్కువతో దేశంలో ఎక్కడ మారథాన్ రన్ జరిగిన పాల్గొని విజయం సాధించి జిల్లా కు మంచి పేరు తీసుకోని రావాలని పోలీస్ కమిషనర్ అభినందిచారు.కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణ మూర్తి, ఆర్ ఐ కామరాజు పాలొగొన్నారు.

# మంత్రి పుట్టినరోజు సందర్భంగా వాలు పోస్టర్ విడుదల



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : గురువారం పొంగులేటి క్యాంప్ ఆఫీసులో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి ఆపద చిన్నదైనా, పెద్దదైన అన్న అని తలుపు తడితే ఏ వ్యక్తికైనా కష్టం వస్తే తనకు కష్టం వచ్చినట్టు భావించి నేనున్నానని భుజం మీద చేయి వేసి ఆపదలో ఉన్నది ఉన్నోడా, లేనోడా, పేదోడ, ధనికుడా అని చూడకుండా ఏ వ్యక్తికైనా సహాయం పడే మంచి మనసు ఉన్న మహారాజు ఆపదలో ఉన్న వారికి దేవుడు లా కనిపించే మహోన్నతమైన మహా మనిషి రూపములో కనిపించే దేవుడు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినమును పురస్కరించుకుని 28,29,30 తేదీలలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జి దయాకర్ రెడ్డి , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పార్టీ నాయకులు ఆవిష్కరించారు.

# అంగన్వాడి కేంద్రాలలో క్రచ్ సెంటర్స్ ప్రారంభం ఆపాలి.



పాలేరు అక్టోబర్ 24 ప్రజా జ్యోతి : ములుగు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో క్రెచ్ సెంటర్ల ప్రారంభం ఆపాలని క్రచ్ విధి విధానాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కమిటీలు ఆధ్వర్యంలో పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి కోటేశ్వరి మాట్లాడుతూ ములుగు జిల్లాతో పాటుగా 33 జిల్లాలలో క్రచ్ ప్రారంభించాలనే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సన్నహాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలలో మూడవ తరగతి మరియు నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమలును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఐసిడిఎస్ను రక్షించాలని టీచర్స్ హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులు గత 49 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వారికి ఎలాంటి భద్రత లేకుండా ఉన్నదని ప్రస్తుతం పరిస్థితులలో వారిని వేరువేరు జీవోలతో తీసుకువచ్చి ఆందోళన గురి చేస్తున్నారని ఇట్లాంటి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనుక తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమానికి నాంది పలుకుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు స్వప్న, ధనలక్ష్మి, రత్నకుమారి, ఉమా, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# రామనాధం కు నివాళులర్పించిన సీపీఐ నాయకులు



## నిబద్ధతగల నాయకుడు రామనాథం. భాగం హేమంతరావు

## రామనాథం కుటుంబాన్ని ఆదుకుంటాం. పోటు ప్రసాద్

పాలేరు అక్టోబర్ 24 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల పరిధిలోని నేలపట్ల గ్రామానికి చెందిన సీపీఐ మండల మాజీ సహాయ కార్యదర్శి, ప్రస్తుత నేలపట్ల గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ తుడుం రామనాథం అనారోగ్య కారణాలతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి, పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కామ్రేడ్ రామనాథం గ్రామంలో పార్టీ కి ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన ఎదుర్కొని నిలబడి పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశాడని, అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, నాయకులు నంబూరి నారాయణ, మద్రి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులు గా బబ్లూ, రాము.**

**విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి.**

**పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్.**




పాలేరు అక్టోబర్24 ప్రజా జ్యోతి : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెవిఆర్ జూనియర్ కళాశాలలో గురువారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. నూతన కమిటీ ఎన్నిక జూనియర్ కాలేజీ కార్యదర్శి రాము,. అధ్యక్షుడి బబ్లుకమిటీసభ్యులుగాఇందు,అఖిల,సాదిత్,మధు,జైరాం,శ్రీరాం,మొత్తం 21 సభ్యులు తో కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యల పరిష్కారానికి పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ చేగువేరా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తోటి ఉద్యమించాలని వారి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం ప్రజా పాలన అని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గత ప్రభుత్వ ఆలోమించిన విధానాల్ని కొనసాగుతున్నాయి తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యా రంగం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వ అన్నారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి . విద్యార్థులు సమస్యలు పరిష్కారం నిరంతరం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వారి విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులుశీలం .ఉమేష్,బోడ.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మయ్య కుటుంబానికి మువ్వా నివాళులు.



సత్తుపల్లి అక్టోబర్24 ప్రజా జ్యోతి.: పట్టణంలోని గుడిపాడు రోడ్డులో గల చీకటి ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలు సుకొని,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కొల్లి నాగేశ్వరరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు), సాయి, నాగరాజు,చీకటి రామారావు, కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

# సుబ్లేడ్ గ్రామంలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో గత నాలుగు రోజులుగా కేంద్రం నుండి వచ్చిన ఐఏఎస్, ఐపీఎస్ ట్రైని అధికారులు సుస్మిత, రూపేష్, అభిషేక్ తరుణ్, ఉషా మీనల్ ఆధ్వర్యంలో గురువారం సుబ్లేడ్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటగా గ్రామపంచాయతీ ఆఫీస్ పని దినాలు ఏ విధమైన పరిపాలన కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి, ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు ఏ విధంగా ఖర్చు పెడుతున్నారు అనే విషయాలపై గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా చర్చించడం జరిగింది తర్వాత సుబ్లేడ్ లోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఇక్కడ ప్రభుత్వం ద్వారా వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుతున్నాయి వైద్య సేవలు ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారు. ఇక్కడ మీకు ఏకోప్మెంట్స్ వైద్యులకు నిత్యవసరంగా కావాల్సిన మందులు ఏ విధంగా సరఫరా అవుతాయి, ప్రభుత్వం నుండి మీ హాస్పిటల్ కు సరిపడా నిధులు వస్తున్నాయా లేదా మీరు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ఏ విధంగా అందిస్తున్నారు, హాస్పిటల్స్ లో ఎంతమంది డాక్టర్స్ ఉన్నారు, ఎంతమంది ఏఎన్ఎం లో ఉన్నారు అనే విషయాల మీద ఆరా తీయడం జరిగింది. హాస్పటల్ యొక్క విధివిధానాలు ఏ విధంగా ఉన్నాయి వివరాలను వైద్యాధికారి డాక్టర్ వసుంధర ను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి పోస్ట్ ఆఫీస్ లోని పని విధానాలలో గవర్నమెంట్ నుంచి వచ్చే సేవలు ఏ విధంగా అందిస్తున్నారని ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్తున్నారా లేదా తీసుకెళ్తే మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా లేవా అన్న విషయాలను అరాతీశారు, ఆ తర్వాత నాగార్జున గ్రామీణ బ్యాంక్ ను సందర్శించి బ్యాంకులోని పని దినాలను రైతులకు, గ్రామ ప్రజలకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారు, రైతులకు గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రభుత్వ రుణాలను ఏ విధంగా అందిస్తున్నారు అనే విషయాల మీద ఆరా తీయడం జరిగింది తరువాత గ్రామంలో బాలాజీ వెంకటేశ్వర స్వామి గుడి యొక్క విశిష్టతను తెలుసుకొని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు, ఈ గుడి 12వ శతాబ్దానికి సంబంధించినది అని పూజారి వారికి తెలియపరిచారు ఈ గుడికి యొక్క విశిష్టత పలు విషయాలు పూజారి తెలియపరచడం జరిగింది, ఆ తర్వాత గ్రామపంచాయతీ ప్రాంగణంలో కార్యదర్శి శ్రావణ్, డిప్యూటీ తహసిల్దార్ నరసింహ రావు, ఎంపీ ఓ సూర్యనారాయణ, తో మాట్లాడుతూ ప్రభుత్వము నుండి వచ్చే పథకాలను గ్రామపంచాయతీ పరిధిలో ఏ విధంగా అమలు చేస్తున్నారు, గ్రామము సైడ్ కాలువలు, సీసీ రోడ్స్, పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా పరిశుభ్రతను పాటించాలని, హాస్పిటల్స్ లో డస్ట్ బిన్స్ను ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించాలని వారు పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చే పథకాల ద్వారా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని వాటిని గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామానికి వచ్చే నిధులను ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పరచాలని సూచించడం జరిగింది, వారు చేసిన అధ్యయనములో ప్రధాన అంశంగా మురికివాడలు, సైడ్ కాలువలు, ప్లాస్టిక్ బాటిల్ వినియోగం పై శ్రద్ధ పెట్టాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో జూనియర్ ట్రైనీ కలెక్టర్స్ సునీత, రూపేష్, అభిషేక్, తరుణ్, ఉష మీనల్ డిప్యూటీ తహసీల్దార్ నరసింహారావు, డాక్టర్ వసుంధర, ఎం పి ఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్&బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఉన్నత విద్యే ఉత్తమ సమాజదీపదారి కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ డా.ఆర్ రాజేందర్ సింగ్ ఉన్నత విద్యే ఉత్తమ సమాజప్రగతికి దీపదారిగా కీలకమైన భూమిక ను పోషిస్తుందని తెలంగాణ కళాశాల విద్యా కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ డా.ఆర్.రాజేందర్ సింగ్ అన్నారు.గురువారం నాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ నిర్వహించిన ప్రత్యేక సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి కళాశాలకు సంబంధించిన ప్రవేశాలు, మౌలిక సదుపాయాల కల్పన, వార్షిక విద్యా ప్రమాణాల తీరు తెన్నులు, సెమిస్టర్ సిలబస్ , పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, ఉపాధి కల్పనా కోర్సుల వివరాలు, విద్యార్థులహాజరుశాతం,తదితర అంశాలను సమీక్షించారు.జ్ఞానతెలంగాణ, సమాజానికి , ఉన్న త మానవ వనరుని అందించండంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర అమోఘమైన దని తెలిపారు.ఇటీవల అటానమస్ హెూదా పొందిన కళాశాలలకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.సమావేశంలోఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా, ఖమ్మం మహిళా కళాశాల,మధిర, సత్తుపల్లి, నేలకొండపల్లి, ఇల్లందు, కొత్తగూడెం,పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు.

# ఘనంగా ఈశ్వర ప్రగడ జన్మదిన వేడుకలు.



## నాగభూషణాన్ని అభినందించిన మువ్వా.

సత్తుపల్లి అక్టోబర్24 ప్రజా జ్యోతి.: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ ఎన్.ఎస్.యు.ఐఅధ్యక్షుడు, మువ్వా ముఖ్య అనుచరుడు ఈశ్వర ప్రగడ నాగభూషణం పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని మువ్వా క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అశ్వరావుపేట నుండి మువ్వా దీవెనలు అందుకునేందుకు సత్తుపల్లి రావడంతో, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి నాగభూషణాన్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ ఇంకా ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, మీ తరఫున విద్యార్థులకు మంచి సేవలు అందించి సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రాజేంద్రప్రసాద్, సాయిల నరసింహారావు, వెంకటేశ్వరరావు, నాని శంకర్ రెడ్డి ,మహేష్,సాయి నాగరాజు,కొత్తూరు కోటేశ్వరరావు, చింతలచెరువు వెంకటేశ్వరరావు,మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# భాస్కర్ రావుకు నివాళులర్పించిన తమ్మారపు బ్రహ్మయ్య..



తల్లాడ, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో రజక సంఘం సీనియర్ నాయకులు గుడిపల్లి భాస్కర రావు దశదినకర్మకు తెలంగాణ రజక సేవా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తమ్మారపు బ్రహ్మయ్య, నిమ్మటూరు రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్ రావు రజకుల సమస్యలపై పోరాడి వారిలో ఒకరని కొని ఆడారు ఆనాటి ఎర్రజెండా పార్టీలో ఉండి పేద ప్రజల కోసం పోరాడారని ఇళ్ల స్థలాలు సాధించారన్నారు. నాటి నుంచి నేటి వరకు రజకుల అభివృద్ధి కొరకు కృషి చేశారని అన్నారు. అనంతరం ఆయన మృతికి నివాళులర్పిస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు కుమారుడు కృష్ణారావు నారాయణ, వెంకటేశ్వర్లు, కృష్ణ, శ్రీను, రాంబాబు, వెంకన్న, వీరయ్య, రాయల చంటి, పైల పుల్లయ్య, గుడిపల్లి కొండ, వీరబాబు, నిమ్మటూరి నారాయణ, వీరయ్య, తాలూరి రామారావు ఉన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల ఎస్సీ అధ్యక్షులు.

## జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో కలిసిన అధ్యక్షులు.





పాలేరు అక్టోబర్ 24 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూల పుష్పం అందించి శాలువా కప్పి మెమొంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు పలు విన్నపాలు చేశారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసింది. నిధులను పక్కదారి పట్టించి ఎస్సీ లకు తీరని అన్యాయం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు పూర్తి న్యాయం చేయాలని , న్యాయం జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు కార్పొరేషన్ ద్వారా లోన్లు మంజూరు చేసి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్. జంగం లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, నరసింహారావు, ఆనంద్ రావు, శ్రీనివాస్, రాజేష్, వివిధ మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు. పెనుబల్లి కాంతయ్య, వేంసూర్ సురేష్, తల్లాడ వెంకటేశ్వర్లు, కల్లూరు కృష్ణ, కారేపల్లి. వీర ప్రతాప్, కామేపల్లి. రాయబారపు కవి రాజ్, కూసుమంచి శ్రీనివాస్, ఏన్కూర్. మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఎన్నిక...





పెనుబల్లి, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి: పెనుబల్లి శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా బొర్రా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మిద్దె స్వామి, కోశాధికారిగా అన్నపరెడ్డి లక్ష్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ఆవరణంలో జరిగిన సమావేశంలో అభివృద్ధి నిర్వహణ కోసం గ్రామస్తులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తులు కార్యవర్గ సభ్యులుగా బొర్రా కనకారావు, పంతంగి వెంకటేశ్వరావు, చిలక బత్తుల చెన్నారావు, మల్లెల శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు, బొర్రా నరసింహారావు, గోదా శ్రీనివాసరావు, చిపి వెంకటేశ్వర్లు, కంటే సాయి, చలమాల రాజకుమార్, ఎన్వికె ప్రసాద్, వేముల రవికుమార్, చీపి పెద్ద వెంకటేశ్వర్లు, వేముల బాబురావు, మారిని వెంకటేశ్వరావు, నాయుడు గోవర్ధన్, ఆచంటి శ్రీనివాసరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మద్దెల రమేష్, సింగిశాల వెంకటేశ్వరరావు, పెద్ద గౌడ్ వంగా కృష్ణ, వంగా చెన్నారావు, వంగా సత్యనారాయణ, వంగ అశోక్, గుంజ శ్రీనివాసరావు, తేజవత్ బిక్కు, తేజవత్ తావు, తేజవత్ సుక్కు, షేక్ అబ్దుల్ లతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వెలివల పుల్లయ్య, పొట్లపల్లి కృష్ణ, వంగ రాములు, చలమాల విఠల్ రావు, మల్లెల రాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**మంథని :** ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడ అని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి చాలామంది ఆసక్తి చూపుతానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి పురాతనమైన క్రీడా ఫుట్బాల్ అని, ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహించబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.